వాస్తవాలు పలుకు DD9 వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం 05-06-2026

## మహిళా సాధికారత కోసం పాలక ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలి

- చట్టసభల్లో 33% మహిళా రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి: సీపీఐ సీనియర్ నాయకులు కవ్వంపల్లి స్వామి
- జాతీయ మహిళా సమాఖ్య 72వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై విమర్శలు

4








# హమాలీల కూలీ రేట్ల పెంపునకు మార్గం సుగమం

- దుకాణాల వారీగా హమాలీల కేటాయింపు పూర్తి – జూన్ 10లోపు కూలీ రేట్లపై ఒప్పందం కుదుర్చుకోవాలని డీసీఎల్ సూచన
- గోదావరిఖని కూరగాయల మార్కెట్లో హమాలీల సమస్యల పరిష్కారానికి కీలక ముందడుగు

3

గోదావరిఖని కూరగాయల మార్కెట్లో పని చేస్తున్న హమాలీలకు కూలీ రేట్లు పెంచాలని గత కొన్ని సంవత్స రాలుగా కొనసాగుతున్న పోరాటానికి కీలక ఫలితం లభిం చినట్లు కరీంనగర్ జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, ఏఐటీయూసీ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఏ. గౌస్ తెలిపారు. జిల్లా లేబర్ కమిషనర్ సమక్షంలో హోల్‌సేల్ వ్యాపారులతో పలుమార్లు జరిగిన చర్చల అనంతరం, దుకాణాల వారీగా హమాలీల కేటాయింపు ప్రక్రియ పూర్తయిందని ఆయన పేర్కొన్నారు. గురువారం గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో హోల్‌సేల్ వ్యాపారులకు హమాలీల పేర్లతో కూడిన జాబితాను అందజేసినట్లు వెల్లడించారు.

పెద్దపల్లి బ్యూరో, జూన్ 04 (డిడి9 వార్త):

## నరసభాయ్ కుంట,పార్కుల అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక దృష్టి

- కుంటల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి పనుల పరిశీలన
- నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం



2

## ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనుల సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలి

- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభలో ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్
- వర్షా కాలానికి ముందస్తు చర్యలు – రూ.200 కోట్ల అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం

4



# భవాని కాలనీ రోడ్లకు మహర్దశ

- ఏండ్ల నిరీక్షణకు తెర - రూ.2.51 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- భవాని కాలనీలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పర్యటన
- నాణ్యతలో రాజీ పడొద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు





**రాజేంద్రనగర్,జూన్ 4 డీడీ9 వార్త**

జోనల్ పరిధి మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని భవాని కాలనీలో ఏండ్లుగా ఎదురుచూస్తున్న రోడ్ల అభివృద్ధి పనులకు త్వరలోనే శ్రీకారం చుట్టనున్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్, జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తో కలసి గురువారం కాలనీలో విస్తృతంగా పర్యటించి రూ.2.51 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రోడ్ల నిర్మాణ పనుల ప్రతిపాదనలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

కాలనీలోని ప్రధాన రహదారులు,అంతర్గత వీధులను సందర్శించారు. దెబ్బతిన్న రోడ్ల పరిస్థితిని పరిశీలించి,కొత్త రోడ్ల నిర్మాణానికి అవసరమైన ప్రాంతాలను గుర్తించారు. పనుల అమలులో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. భవాని కాలనీ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.కాలనీవాసుల రవాణా సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించే లక్ష్యంతో రూ.2.51 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు.పనులను ఆలస్యం చేయకుండా తక్షణమే ప్రారంభించి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని,ప్రజాధనం వృథా కాకుండా ప్రతి దశలో పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు.అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు,కాలనీ కమిటీ సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.



## కోర్రాజుల కొలువు జాతరను సందర్శించిన స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు

**జూన్ 4 డిడి 9 వార్త**
**దుమ్ముగూడెం**

దుమ్ముగూడెం మండలం సీతానగరం గ్రామంలో (నడిగడ్డ) గత నాలుగు రోజుల నుండి జరుగుతున్న కోర్రాజుల కొలువు జాతరను గురువారం నాడు స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి కొమరం శ్రీనివాస రావు ఆదివాసి సంప్రదాయ ప్రకారం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావును స్వామివారి వద్దకు తీసుకెళ్లి పసుపు కుంకుమలతో పూజ కార్యక్రమాలు జరిపించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ పర్ణశాల ఉపసర్పంచ్ శ్రీధర్ కొమరం దామోదర్ రావు పూనెం ధర్మయ్య నాగేశ్వరరావు సిహెచ్ మిత్ర తెల్లం వరలక్ష్మి పోడియం వెంకటరమణ మాజీ జడ్పిటిసి అన్నే సత్య నారాయణమూర్తి బొల్లి శేఖర్ శివకృష్ణారెడ్డి గజేందర్ జానకిరామ్ ముసలయ్య భరత్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు





## నరసభాయ్ కుంట,పార్కుల అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక దృష్టి

- మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో విస్తృత పర్యటన
- కుంటల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి పనుల పరిశీలన
- నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

**రాజేంద్రనగర్,జూన్ 3 డిడి 9 వార్త**

రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో బుధవారం విస్తృతంగా పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డితో కలిసి బాబుల్‌రెడ్డి నగర్‌లోని నర్సభాయి కుంటను సందర్శించారు.

స్థానికుల వినతిపై కుంట పరిస్థితిని పరిశీలించిన ఎమ్మెల్యే ,త్వరలోనే నర్సభాయి కుంటను సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.కుంట పరిసర ప్రాంతాలను ప్రజలకు ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం టీఎన్‌జీఓస్ కాలనీలో కొనసాగుతున్న పార్కు సుందరీకరణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు.పనుల నాణ్యతపై అధికారులతో చర్చించి,నిర్దేశిత గడువులోపు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. నియోజకవర్గంలో పార్కులు, కుంటల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని,ప్రజలకు మెరుగైన వాతావరణం కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జీహెచ్‌ఎంసీ అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక గ్రామ సభ విజయవంతం..

**మణుగూరు.జూన్ 4**
**(డి డి 9వార్త)**

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం కొత్త కొండాపురం గ్రామంలో గురువారం నాడు గ్రామసభను నిర్వహించింది. ఈ గ్రామసభ లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన రైతు భరోసా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు తదితర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. పథకాల అర్హతలు, అమలు విధానం మరియు ప్రజలకు అందే ప్రయోజనాలను వివరించారు. అలాగే పథకాల అమలుపై గ్రామ ప్రజల అభిప్రాయాలు, సమస్యలు, సూచనలను స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, టౌన్ అధ్యక్షులు శివ సైదులు గారు,కూచిపూడి బాబు గారు, పాతూరి వెంకన్న గారు ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా గారు, తూపుడు శ్రీను గారు, 14 టైర్ అధ్యక్షుడు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి గారు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఎక్లాస్ పూర్ గ్రామంలో గ్రామసభ ఏం పి పి,గాంభిరావుపేట తిరుపతి

**డిడి9వార్త / పెద్దపల్లి జూన్ 5:**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం అంతర్గాం మండలంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆదేశాల ఎక్లాస్పూర్ గ్రామంలో ప్రత్యేక గ్రామసభను సర్పంచ్ జూపాక మమత శ్రీనివాస్ అధ్యక్షతన, మండల ప్రజాపరిషత్ అధికారి గాంభీరావుపేట తిరుపతి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లక్ష్యాలు, గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు ప్రజలకు అందుబాటులో ఉన్న సేవలపై గ్రామ ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జూపాక మమత శ్రీనివాస్, ఉప సర్పంచ్ లగిశెట్టి రాకేష్, మండల ప్రజా పరిషత్ అధికారి



గాంభీరావుపేట తిరుపతి, ఎంపీ ఓ బైరివేణు మాధవ్, రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వై. కృష్ణ కుమార్, అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి, విద్యుత్ శాఖ ఎఇ ఆశ శంకర్, మిషన్ భగీరథ , ఇరిగేషన్ ఎ ఇ ఇ, వార్డు సభ్యులు, స్వయం సహాయక సంఘాలసభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రాక్టర్ పల్సర్ బైక్ ఢీ

- ఇద్దరు యువకుల దుర్మరణం



జూన్ 4 డిడి 9 వార్త
దుమ్ముగూడెం

దుమ్ముగూడెం మండలం చిన్నబండిరేవు గ్రామ శివారులో గురువారం నాడు సాయంత్రం జరిగిన ప్రమాదంలో ఇద్దరు యువకులు స్పాట్లోనే దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళితే చర్ల మండలం గొంపల్లి గ్రామానికి చెందిన చుంచు సాయి చరణ్ చుంచు సంతోష్ ఇద్దరు అన్నదమ్ములు వ్యక్తిగత పనుల మీద భద్రాచలం వెళ్లి తిరుగు ప్రయాణంలో చిన్న బండిరేవు గ్రామశివారులోకి రాగానే ఎదురుగా వస్తున్న చిన్నబండిరేవు గ్రామపంచాయతీ ట్రాక్టర్ వీరు ప్రయాణిస్తున్న పల్సర్ బైక్ ఎదురెదురుగా ఢీకొనడంతో స్పాట్లోనే ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు.ఇ ఇద్దరు యువకులు అన్నదమ్ములు తమ తల్లితో కలిసి చర్ల మండలం గొంపల్లి గ్రామంలో నివసిస్తున్నారు. తండ్రి లేడని తెలుస్తోంది. ఒకేసారి ఇద్దరు కుమారులు చనిపోవడంతో ఆ తల్లి పడుతున్న వేదన ఇంత అంత కాదు



# హమాలీల కూలీ రేట్ల పెంపునకు మార్గం సుగమం

- దుకాణాల వారీగా హమాలీల కేటాయింపు పూర్తి – జూన్ 10లోపు కూలీ రేట్లపై ఒప్పందం కుదుర్చుకోవాలని డీసీఎల్ సూచన
- గోదావరిఖని కూరగాయల మార్కెట్లో హమాలీల సమస్యల పరిష్కారానికి కీలక ముందడుగు

పెద్దపల్లి బ్యూరో, జూన్ 04 (డిడి9 వార్త):

గోదావరిఖని కూరగాయల మార్కెట్లో పని చేస్తున్న హమాలీలకు కూలీ రేట్లు పెంచాలని గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న పోరాటానికి కీలక ఫలితం లభించినట్లు కరీంనగర్ జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, ఏఐటీయూసీ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఏ. గౌస్ తెలిపారు.

జిల్లా లేబర్ కమిషనర్ సమక్షంలో హోల్సేల్ వ్యాపారులతో పలుమార్లు జరిగిన చర్చల అనంతరం, దుకాణాల వారీగా హమాలీల కేటాయింపు ప్రక్రియ పూర్తయిందని ఆయన పేర్కొన్నారు. గురువారం గోదావరిఖని కూరగాయల మార్కెట్లో హోల్సేల్ వ్యాపారులకు హమాలీల పేర్లతో కూడిన జాబితాను అందజేసినట్లు వెల్లడించారు.

హమాలీల కూలీ రేట్ల పెంపు అంశంపై హోల్సేల్ వ్యాపారులు, హమాలీ యూనియన్ ప్రతినిధులు జూన్ 10లోపు పరస్పర అంగీకారానికి వచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని జిల్లా లేబర్ కమిషనర్ (డీసీఎల్) సూచించినట్లు గౌస్ తెలిపారు.

నిత్యావసర వస్తువుల ధరలు నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో హమాలీల జీవన వ్యయం కూడా అధికమవుతోందని, అందువల్ల వారికి తగిన విధంగా కూలీ రేట్లు పెంచాలని హోల్సేల్ వ్యాపారులను ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, రాంచందర్, జానీ మియా, గాలిపెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ కార్యక్రమాలలో భాగంగా..

- క్లీనెనెస్ డ్రైవ్ (శ్రమదానం) కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు..

మణుగూరు.జూన్ 4
(డి డి 9వార్త)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం,సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోగల 8వ వార్డులో పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారి ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా గురువారం నాడు ప్లాంటేషన్ డ్రైవ్, క్లీనెనెస్ డ్రైవ్ (శ్రమదానం) కార్యక్రమాలను సమితి సింగారం గ్రామ పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలలు, మరియు అంగన్వాడి కేంద్రాలు అలాగే హెల్త్ సబ్ సెంటర్లలో పేర్కొన్నటువంటి పారిశుద్ధ్య పనులను సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, మరియు వార్డు సభ్యులు బిరుదు రాజుల శ్రీదేవి, ఊకె కృష్ణవేణిలు దగ్గరుండి పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మరియు ఉప సర్పంచులు మాట్లాడుతూ.. వచ్చే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రజలు తమ యొక్క ఇండ్లు మరియు పరిసర ప్రాంతాలను, అలాగే అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి మరియు హెల్త్ సబ్ సెంటర్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని తమ యొక్క ఆరోగ్యాలను కాపాడుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జక్కుల అశోక్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, ఎంపీపీఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్, స్థానిక ప్రజలు మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తడి–పొడి చెత్తను నాలుగు విభాగాలుగా వేరు చేయాలి

- గ్రామ పరిశుభ్రత, పంచాయతీల ఆదాయ వృద్ధికి ఇది కీలకం : జిల్లా పంచాయతీ అధికారి కె. వెంకయ్య

గోవిందరావుపేట,జూన్ 4( డిడి 9 వార్త)

గ్రామాల్లో తడి, పొడి చెత్తను నాలుగు విభాగాలుగా వేరు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతగా స్వీకరించాలని జిల్లా పంచాయతీ అధికారి కె. వెంకయ్య పేర్కొన్నారు. గోవిందరావుపేట మండల కేంద్రంలో గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాలు, ఎస్డబ్ల్యూఎం నిబంధనల మేరకు గ్రామపంచాయతీ సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరుణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వెంకయ్య మాట్లాడుతూ, గతంలో తడి చెత్త-పొడి చెత్తను మాత్రమే వేరు చేసేవారని, ప్రస్తుతం చెత్తను నాలుగు విభాగాలుగా వర్గీకరించి నిర్వహించాలని సూచించారు. దీనివల్ల గ్రామాల పరిశుభ్రత, పారిశుధ్యం మెరుగుపడటంతో పాటు పాడైన పరికరాలు, ఇనుప వ్యర్థాలను విక్రయించడం ద్వారా గ్రామపంచాయతీలకు అదనపు ఆదాయం సమకూరే అవకాశముందని వివరించారు.



ఈ సందర్భంగా గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న అన్ని కేటగిరీల సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందించారు. అలాగే ఎంపీడబ్ల్యూ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించే ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క చిత్రపటానికి మండల ఎంపీడబ్ల్యూ సిబ్బంది పాలాభిషేకం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రహీం, స్థానిక సర్పంచ్ లావుడియా జోగనాయక్, పస్రా సర్పంచ్ భూక్య సుమలత మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది సంఘ నాయకులు నెమలి నర్సయ్య మాదిగ, అవారీ అశోక్, దుస్సా సతీష్, జన్ను సమ్మక్క, దరిపల్లి మురళీ మోహన్, వట్టం సాంబయ్య దొర తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శంకుస్థాపన

- రూ.20 లక్షలతో గోదావరిఖని బస్టాండ్ ఆధునీకరణ పనుల ప్రారంభం

పెద్దపల్లి బ్యూరో, జూన్ 04 (డిడి9 వార్త):

గోదావరిఖని బస్టాండ్ను ప్రయాణికులకు మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన ఆధునీకరణ పనులకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గురువారం శంకుస్థాపన చేశారు. స్థానిక 36వ డివిజన్ పరిధిలో దాదాపు రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ పనుల్లో సీసీ రోడ్డు విస్తరణ, ప్లాట్ఫామ్ మరమ్మతులు, సానిటరీ పైప్లైన్ల ఏర్పాటు, బస్టాండ్ ఆవరణలో పెయింటింగ్ తదితర అభివృద్ధి కార్యక్రమాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ....., ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. బస్టాండ్ అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత వేలాది మంది ప్రయాణికులకు మరింత పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన వాతావరణం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.

అనంతరం బస్టాండ్ ఆవరణను పరిశీలించిన ఎమ్మెల్యే, బస్టాండ్ లోపల మరియు పరిసర ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ కారణంగా ప్రయాణికులకు కలుగుతున్న ఇబ్బందులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బస్టాండ్ పరిసరాలను పరిశుభ్రంగా, క్రమబద్ధంగా ఉంచాలని, ప్రయాణికుల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్ను ఆదేశించారు. బస్టాండ్ చుట్టూ అవ్యవస్థకు తావులేకుండా సమర్థవంతమైన నిర్వహణ చేపట్టాలని సూచిస్తూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్, 36వ డివిజన్ కార్పొరేటర్ కల్వల పద్మావతి, పలువురు కార్పొరేటర్లు, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.








# ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనుల సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలి

- **ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభలో ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్**
- **వర్షా కాలానికి ముందస్తు చర్యలు – రూ.200 కోట్ల అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం**

**పెద్దపల్లి బ్యూరో, జూన్ 04 (డిడి9 వార్త):**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలు ఎప్పటికప్పుడు ప్రజలకు చేరేలా అధికారులు పనిచేయాలని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం నిర్వహించిన క్లస్టర్ స్థాయి వార్డు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు వంటి పథకాలతో వేలాది మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. రామగుండాన్ని ఉత్తర తెలంగాణలో ప్రముఖ నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కాలువల పూడిక తొలగింపు పనులను ముందుగానే చేపట్టామని, ప్రజలు పరిశుభ్రత పాటించి స్వచ్ఛ నగర నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. సభకు అధ్యక్షత వహించిన రామగుండం మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ..., నగరంలో మరో 8 వాటర్ ట్యాంకులు, కొత్త పైప్‌లైన్ నిర్మాణానికి రూ.100 కోట్లు, రోడ్లు, కాలువలు, యూజీడీ పనులకు మరో రూ.100 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ మడత రమేష్, ఎంఆర్వో రవీందర్, నగర పాలక సంస్థ అధికారులు, కార్పొరేటర్లు, స్వశక్తి మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత కోసం పాలక ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలి

- **చట్టసభల్లో 33% మహిళా రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి: సీపీఐ సీనియర్ నాయకులు కవ్వంపల్లి స్వామి**
- **జాతీయ మహిళా సమాఖ్య 72వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై విమర్శలు**

**పెద్దపల్లి బ్యూరో, జూన్ 04 (డిడి9 వార్త):**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారత కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లును ఎలాంటి నిబంధనలు లేకుండా తక్షణమే అమలు చేయాలని సీపీఐ సీనియర్ నాయకులు, ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి డిమాండ్ చేశారు.

గురువారం గోదావరిఖనిలోని భాస్కర్ రావు భవన్‌లో నిర్వహించిన జాతీయ మహిళా సమాఖ్య 72వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., మహిళలకు రాజకీయంగా సముచిత ప్రాతినిధ్యం కల్పించేందుకు గీతా ముఖర్జీ చేసిన నిరంతర పోరాటాల ఫలితంగానే 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు రూపుదిద్దుకుందని పేర్కొన్నారు. అయితే నేటికీ ఆ బిల్లును పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం బూటకపు హామీలతో మహిళలను మభ్యపెడుతోందని విమర్శించారు. దేశవ్యాప్తంగా మహిళలపై పెరుగుతున్న అఘాయిత్యాలు, వేధింపులు, వివక్షను అరికట్టడంలో పాలక ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని కవ్వంపల్లి స్వామి ఆరోపించారు. మహిళల భద్రత, గౌరవం, సమాన హక్కుల కోసం మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

మహిళలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యల పరిష్కారం కోసం జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మరింత పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళా సంఘాలను గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

కార్యక్రమంలో జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు మడికొండ ఓదెమ్మ మహిళా సమాఖ్య పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహిళలు కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.


ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కనకరాజు, మహిళా సమాఖ్య నాయకులు ఆసాల రమ, శనిగరపు తిరుమల, సీపీఐ ప్రజా సంఘాల నాయకులు కరీం, శేఖర్, కార్యాలయ కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు (అధికారుల) కష్టాలు

- **బ్రేక్ డౌన్ తో రాత్రిపూట లైన్ క్లియరెన్స్ కు పాట్లు**
- **కరెంటు ఏఈ రమేష్ ఆధ్వర్యంలో లైన్ పునరుద్ధరణకు సిబ్బంది కృషి**

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట సబ్ స్టేషన్ పరిధిలో ఏ కొద్దిపాటి వర్షం కురిసిన మెయిన్ లైన్లో అవాంతరాలు ఏర్పడుతున్నాయి. లైన్ క్లియరెన్స్ కోసం కరెంటు అధికారులు పడరాని పాట్లు పడుతున్నారు. వెంకటాపూర్ మండలంలో గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి సబ్ స్టేషన్కు వచ్చే మెయిన్ లైన్ బ్రేక్ డౌన్ అయింది. దీనితో వెంకటాపూర్ మండల కరెంటు ఏఈ పెరుమళ్ళ రమేష్ ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది కరెంటు పునరుద్ధరణకు రాత్రిళ్ళు పడరాని పాట్లు పద్దారు. సాయంత్రం 6 గంటల నుండి వరి పొలాల



భూముల్లో ఉన్న కరెంటు మెయిన్ లైన్ లో ఇక్కడ బ్రేక్ డౌన్ అయ్యిందో తెలుసుకొని సవరించేందుకుగాను నానా అవస్థలు పడ్డారు. ఎట్టకేలకు ఆలస్యంగానైనా వినియోగదారులకు విద్యుత్ సరఫరా చేసేందుకు కృషి చేశారు.



# ఎంపీడబ్ల్యూ సిబ్బందికి నెల "తొలి తేదీ"న వేతనాలు

- **మంత్రి సీతక్కకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపిన సిబ్బంది**

**గోవిందరావుపేట, జూన్ 4(డి డి 9 వార్త)**

గ్రామపంచాయతీ ఎంపీడబ్ల్యూ (మల్టీ పర్పస్ వర్కర్) సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే ప్రతి నెల 1,వ తేదీన వేతనాలు చెల్లించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ఎంపీడబ్ల్యూ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం గ్రామపంచాయతీ సిబ్బందికి ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు వారి సేవలకు గుర్తింపుగా నిలుస్తుందని సిబ్బంది పేర్కొన్నారు.

గోవిందరావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు ఎంపీడబ్ల్యూ సిబ్బంది పాల్గొని మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ తీసుకుంటున్న నిర్ణయాలను స్వాగతిస్తున్నట్లు వారు వెల్లడించారు.



# నూతన కార్యదర్శి శరత్‌కు ఘన సత్కారం

**గోవిందరావుపేట, జూన్ 4(డిడి-9వార్త)**

గోవిందరావుపేట,గ్రామపంచాయతీ నూతన కార్యదర్శి (ఈఓ)గా బాధ్యతలు స్వీకరించిన పూనెం శరత్‌ను మండల సామాజిక కార్యకర్త తుమ్మల రామకృష్ణ గురువారం పంచాయతీ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. మేడారం గ్రామం నుంచి బదిలీపై గోవిందరావుపేటకు వచ్చిన శరత్‌ను మర్యాదపూర్వకంగా అభినందించిన రామకృష్ణ మాట్లాడుతూ, శరత్ ఉద్యోగరీత్యా అనుభవజ్ఞుడైన అధికారి అని తెలిపారు. గతంలో పసర, మేడారం గ్రామాల్లో కార్యదర్శిగా ప్రజలకు మంచి సేవలు అందించారని, మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీఓగా కూడా విధులు నిర్వహించారని గుర్తుచేశారు.

మండల ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులతో సత్సంబంధాలు కలిగిన సౌమ్య వ్యక్తిత్వం శరత్ సొంతమని కొనియాడారు. గోవిందరావుపేట గ్రామాన్ని కూడా అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావుడియా జోగా నాయక్, పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు న్యాయం చేయాలి

- **ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ చాప బాబు దొర**

**డీ డీ 9 వార్త, ములుగు :**

తెలంగాణ ఉద్యమకారుల ముఖ్యుల సమావేశం ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ సభ అధ్యక్షతన తెలంగాణ ఉద్యమకారుల ముఖ్యుల సమావేశం ములుగు జిల్లా కేంద్రంలోని మున్సిపల్ గెస్ట్ హౌస్ లో ఈ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ చాప బాబు దొర ముఖ్యఅతిథిగా విచ్చేసినారు అనంతరం తెలంగాణ ఉద్యమకారులను ఉద్దేశించి చాప బాబు దొర ముఖ్య అతిథి హాజరై మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని ఉద్యమకారులను గుర్తించాలని తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం 25 వేల పింఛన్ హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని ఉద్యమకారులను గుర్తించాలని చాప బాబు దొర డిమాండ్ చేశారు తెలంగాణ ఉద్యమకారుల సమావేశం ప్రారంభమందు రెండు నిమిషాలు తెలంగాణ ఉద్యమకారుల అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం వేసిన కమిటీ ఉద్యమకారులను గుర్తించాలని ఆయన అన్నారు జార్ఖండ్ రాష్ట్రం కోసం ఉద్యమాలు చేసిన ఉద్యమకారులను గుర్తించిన జార్ఖండ్ రాష్ట్రం అక్కడ ఉద్యమకారులకు పింఛన్ ఇస్తున్నారని మరి తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు న్యాయం చేయాలని ఇందిరమ్మ ఇల్లు డబుల్ బెడ్ రూములు ఉద్యమకారులకు ఇవ్వాలని చాప బాబు దొర అన్నారు ఎటునాగారం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ జగదీష్ గారు తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జగదీష్ గారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు అన్యానికి గురవుతున్నారని వారిని గుర్తించవలసిన అవసరం ప్రభుత్వంపై ఉన్నదని ఆయన అన్నారు తెలంగాణ ఉద్యమకారుల సంగం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని కనీసం ఉద్యమకారులను కనీసం గుర్తింపు ఇవ్వాలని ముంజల డిమాండ్ చేశారు డాక్టర్ పి రవీందర్ తెలంగాణ ఉద్యమకారుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పి గోవింద్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులతోనే కమిటీ వేయాలని ఉద్యమకారులతో సంబంధం లేకుండా పదవులు అనుభవిస్తున్నారని ఉద్యమాలు చేసిన వారికి గుర్తింపు ఉండడం లేదని



వారు ఆవేదన వ్యక్తం చేశారు రాజకీయాలకు అతీతంగా ఉద్యమకారులను గుర్తించాలని డాక్టర్ రవీందర్ గోవింద నాయక్ అన్నారు తెలంగాణ ఉద్యమకారుల సంఘం మహిళా రాష్ట్ర నాయకురాలు సంధ్యక్క తైనేని సరోజన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో సొంత ఖర్చులు పెట్టుకొని ప్రత్యేక రాష్ట్ర కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించమని ఆర్థికంగా కూడా నష్టపోయినమని మహిళా సంఘం నాయకురాలు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా తెలంగాణ ఉద్యమంలో అరెస్ట్ అయిన వారిని జైలు జీవితం గడిపిన వారిని తెలంగాణ ఉద్యమ కోసం పని చేసిన వారిని గుర్తించాలని వారు డిమాండ్ చేశారు ఈరోజు జరిగిన ముఖ్యుల సమావేశంలో పాల్గొన్న నాయకులు తెలంగాణ యూత్ నాయకులు కత్తెరపల్లి భాస్కర్ విద్యావంతుల వేదిక ములుగు జిల్లా నాయకులు అన్నవరం రవికాంత్ తెలంగాణ ఉద్యమకారుల సీనియర్ నాయకులు కేశెట్టి కుటుంబరావు తెలంగాణ యూత్ జేఏసీ నాయకులు కోకిల మహేష్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జన్ను రవి తెలంగాణ ఉద్యమకారుల సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య తెలంగాణ సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు యాస బోయిన సాంబయ్య యాదవ్ తెలంగాణ ఉద్యమకారుల మల్లంపల్లి మండల నాయకులు చక్రపాణి వెంకటాపూర్ మండల నాయకులు దగ్గు ప్రభాకర్ న్యూ డెమోక్రసీ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి బొమ్మిడ సాంబయ్య పూర్ణచందర్ గోపాల్ రెడ్డి రమేష్ మాజీ ఎంపిటిసి అనుముల సురేష్ మహేందర్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందకట్ల సారయ్య కొండి సదానందం యాదగిరి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుమ్మరి సాగర్ ఎస్ఎస్ మహమ్మద్ హేమాద్రి భద్రన్న జిలాని తదితర ఉద్యమ కారుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తదితర నాయకులు పాల్గొన్నారు.

# పాఠ్యపుస్తకాలు అమ్మితే ప్రత్యక్ష పోరాటాలకు దిగుతాం

- **విద్యార్థి యువజన సంఘాల హెచ్చరిక.**

**డిడి9వార్త / రామగుండం జూన్ 5:**

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు పుస్తకాల పేరుతో తల్లిదండ్రులను మానసిక ఇబ్బందులకు గురి చేస్తూ ఆర్థిక దోపిడీ చేస్తే ప్రత్యక్ష పోరాటాలకు దిగుతామని విద్యార్థి యువజన సంఘాలు హెచ్చరించాయి. ఈ సందర్భంగా విద్యార్థి యువజన సంఘాల నాయకులు బి దుర్గా ప్రసాద్, కే సాగర్, బి ప్రసన్న, బి వంశీకృష్ణ, మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు ఎవ్వరు పుస్తకాలు ముద్రించి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తే ఉపేక్షించేది లేదని ఈ క్రమంలోనే గురువారం రోజు



సప్తగిరి కాలనీలోని ఒక ఇంట్లో అక్రమంగా నిలువ చేసి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన సప్తగిరి కాలనీ శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం యొక్క పాఠ్యపుస్తకాలను నిల్వచేసిన గదిని సంబంధిత విద్యాశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఎంఈఓ పిఆర్సి శ్రీలత సంబంధిత గదిని సీజ్ చేపియడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రీ ప్రైమరీ ప్రైమరీ విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా ముద్రించిన పాఠ్యపుస్తకాల ద్వారానే పాఠాలు చెప్పాలని నిబంధన ఉన్నప్పటికీ అవి ఏమీ మాకు వర్తించవనే విధంగా పారిశ్రామిక ప్రాంతంలోని ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు వారి విద్యాసంస్థలు ముద్రించిన పాఠ్యపుస్తకాలనే అధిక ధరలకు అమ్ముతూ తల్లిదండ్రులను ఆర్థిక దోపిడీ చేయడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి కూడా తీవ్ర నష్టం కలిగించే విధంగా చర్యలు చేపట్టడం దుర్మార్గమన్నారు. కాబట్టి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు ఎవరైనా సరే ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు కాకుండా నిబంధనలకు విరుద్ధంగా ఎవ్వరూ పాఠ్యపుస్తకాలు ముద్రించి నమ్మిన ప్రత్యక్ష పోరాటాలకు దిగుతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.



# నర్మెట్టలో అభివృద్ధి పనుల జోరు

- **సానిటరీ కాంప్లెక్స్‌కు భూమిపూజ.. ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన**

**జనగామ జూన్ 4 (డిడి 9 వార్త ) బ్యూరో**

నర్మెట్ట మండల కేంద్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగం పుంజుకున్నాయి. మోడల్ స్కూల్ గ్రౌండ్‌లో నిర్మించనున్న సానిటరీ కాంప్లెక్స్‌కు గురువారం గ్రామ సర్పంచ్ గోపగోని శ్రీధర్ గౌడ్ భూమిపూజ నిర్వహించారు. గ్రామంలో పారిశుద్ధ్య సౌకర్యాల మెరుగుదలకు ఈ కాంప్లెక్స్ ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

అదే రోజు నర్మెట్ట గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మొదటి విడతలో మంజూరైన ఇళ్ల నిర్మాణ పురోగతిని సమీక్షించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. పనులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాల్లో అదనపు డీఆర్‌డీఓ, ఎంపీడీఓ, ఏపీఓ, ఈసీ, టీఏ, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తోలెం కమలాకర్‌కు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం రూ.5 లక్షల ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

- **ఈ వైద్య సదుపాయంతో త్వరగా కోలుకుని సాధారణ జీవితం లోకి రావాలని ఎమ్మెల్యే పాయం అభిలషించారు.**

**మణుగూరు.జూన్ 4 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా,పినపాక మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన తోలెం కమలాకర్ అత్యవసర వైద్య చికిత్స పొందేందుకు అవసరమైన రూ.5 లక్షల విలువైన ఎల్ఓసీ (Letter of Credit) ను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో, కమలాకర్ తరపున ఆయన బామ్మర్ది మంకిడి సురేష్ కు ఎల్ఓసీ పత్రాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్య సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,



ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరూ వైద్య చికిత్సకు దూరం కాకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు. అత్యవసర వైద్య చికిత్స కోసం మంజూరైన ఈ ఎల్ఓసీ ద్వారా కమలాకర్‌కు మెరుగైన వైద్య సేవలు అందనున్నాయని పేర్కొన్నారు. ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ సహాయంతో ఎల్ఓసీ మంజూరు కావడంపై కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.




## కాజీపేట రైల్వే డివిజన్ ప్రకటించాలి: కడియం శ్రీహరి

**జనగామ జూన్ 4 (డిడి9వార్త ) బ్యూరో**

కాజీపేట రైల్వే డివిజన్‌ను తక్షణమే ప్రకటించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్టేషన్ ఘనపూర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాజీపేటకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ కేంద్రం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. డివిజన్ ఏర్పాటుతో పారిశ్రామికాభివృద్ధి, ఉద్యోగావకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. తెలంగాణకు కేంద్రం అదనపు ప్రాజెక్టులు, నిధులు ఇవ్వడంలో వివక్ష చూపుతోందని ఆరోపించిన ఆయన, బీజేపీ కేంద్ర మంత్రులు రాష్ట్రానికి తీసుకొచ్చిన ప్రాజెక్టులపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.



## షార్ట్ సర్క్యూట్ తో పూరిల్లు దగ్ధం

- **కట్టుబట్టలతో నిరాశ్రయులైన కుటుంబం**

**జూన్ 4 డిడి 9 వార్త దుమ్ముగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం పర్ణశాల పంచాయితీ ముసలమడుగు గ్రామంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా పూరిల్లు ఖాళీ బూడిదైంది. వివరాల్లోకి వెళితే ముసలమడుగు గ్రామంలో సోయం సీతమ్మ అనే మహిళ భర్తను కోల్పోయి కొడుకు కోడలు ముగ్గురు మనవళ్లతో సహా కూలి పనులకు వెళుతూ కుటుంబం నివసిస్తోంది. ఎప్పటిలాగానే గురువారం ఇంట్లో ఎవరు లేని సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఇల్లు మొత్తం ఖాళీ బూడిదైంది. దీంతోపాటు ఇంట్లో ఉన్న వంట సామాగ్రి నిత్యవసర సరుకులు బట్టలు కొద్దిపాటి నగదు కూడా ఖాళీ బూడిదవడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. దాతలు ఆదుకోవాలని బాధితు కుటుంబం వేడుకుంటుంది



# నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి..

**జూన్04 డిడి 9వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలో వీరభద్రవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ సోలం హోంపతి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మంచర్ల నాగేశ్వరరావు, బట్ట నాగేందర్ తదితరులు ఆదివాసీ సంఘాల నాయకులతో కలిసి మండల ఎంపీడీఓను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల నాయకులు పర్సిక సతీష్, చింత సోమరాజు, సిద్ధబోయిన సర్వేష్, తూర్స కృష్ణబాబు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ గ్రామసభ తీర్మానం



మేరకే ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో నివసిస్తున్న నిరుపేద బీసీ, ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేసి న్యాయం చేయాలని అధికారులను కోరారు. గ్రామసభలో ఆమోదించిన జాబితాను పరిగణనలోకి తీసుకొని పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని, నిజమైన పేదలకు ఇళ్ల మంజూరులో ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో నాగరాజు, పోడెం సురేష్, సోలం సతీష్, బట్ట నారాయణ, పున్నం శ్రీను, గగ్గురి రమేష్, కొక్కురి వెంకటేష్, బట్ట మోహన్‌రావు, ముత్యబోయిన భాగ్యమ్మ, మంచర్ల కృష్ణ, బంద ఆచూత్, బంధం శేఖర్, పూనెం రాజేష్, కుంజా రాంకుమార్, శ్యామల మహేష్, మంచర్ల అబ్బాయి, మడకం సంజయ్‌కుమార్, కుంట ముత్తమ్మ, మంచర్ల తిరుపతమ్మ, మంచర్ల రమణ, వాదం సమ్మక్క, బట్ట నాగేందర్, పెద్దల గంగ, సోలం సత్యం, రమణ, బంద హోమి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలవరం బ్యాక్‌వాటర్ బాధితులకు న్యాయం చేయాలి

- **ప్రభావిత గ్రామాల రక్షణకు కేంద్రం తక్షణ చర్యలు చేపట్టాలి --- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**



**మణుగూరు.జూన్ 4 (డి డి 9వార్త)**

పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ ప్రభావంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని గ్రామాలు, వ్యవసాయ భూములు, ప్రజల జీవనోపాధి మరియు మౌలిక సదుపాయాలకు ఏర్పడుతున్న ముప్పుపై తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ (PPA), సెంట్రల్ వాటర్ కమిషన్ (CWC) అధికారులకు సమగ్ర వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. బూర్గంపాడు, అశ్వాపురం మండలాలతో పాటు నాగినేనిప్రోలు, రెడ్డిపాలెం తదితర గ్రామాలు పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంతో తీవ్ర ముంపు ముప్పును ఎదుర్కొంటున్నాయని తెలిపారు. అధికారిక అంచనాల కంటే వాస్తవ పరిస్థితుల్లో మరింత విస్తీర్ణంలో వ్యవసాయ భూములు ముంపునకు గురయ్యే అవకాశం ఉందని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన వందలాది కుటుంబాలు నిర్వాసితులయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.గోదావరి వరదల సమయంలో ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావం పరిస్థితులను మరింత క్లిష్టతరం చేసే ప్రమాదం ఉందన్నారు. వాగులు, ఉపవాగులు, సహజ నీటి పారుదల మార్గాలపై బ్యాక్‌వాటర్ ప్రభావం వల్ల నీటి నిల్వ సమస్యలు పెరిగి వ్యవసాయం, గ్రామీణ జీవన విధానంపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. అశ్వాపురంలో భారత దేశానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన హెవీ వాటర్ ప్లాంట్ భద్రతకు కూడా భవిష్యత్తులో ముప్పు వాటిల్లే అవకాశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో ప్రభావిత గ్రామాల్లో సమగ్ర శాస్త్రీయ బ్యాక్‌వాటర్ సర్వే నిర్వహించడం, ప్రత్యేక పునరావాస మరియు పునర్నిర్మాణ ప్యాకేజీ ప్రకటించడం, భూములు కోల్పోయే రైతులకు న్యాయమైన పరిహారం చెల్లించడం, ఉపనదులపై బ్యాక్‌వాటర్ ప్రభావ అధ్యయనం చేపట్టడం, శాశ్వత వరద నియంత్రణ చర్యలు అమలు చేయడం, రక్షణ కరకట్టలు మరియు ఫ్లడ్ ప్రొటెక్షన్ వాల్స్ నిర్మించడం వంటి పది ప్రధాన డిమాండ్లను వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు.అలాగే ప్రజాప్రతినిధులు, అధికారులు, నిపుణులతో కూడిన సంయుక్త కమిటీని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించాలని, ప్రభావిత ప్రాంతాల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాలకు భంగం కలిగించే ఎలాంటి నిర్ణయాన్నైనా శాస్త్రీయ అధ్యయనం, ప్రజాభిప్రాయం, సంబంధిత వర్గాలతో సంప్రదింపులు లేకుండా అమలు చేయరాదని స్పష్టం చేశారు.పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావిత ప్రాంతాల ప్రజలకు సంపూర్ణ న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ మరియు సంబంధిత అధికారులు అత్యవసర చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు.







## దమ్మపేట మండలం లో పలు కార్యక్రమాలు లో పాల్గొన్నా భారస నాయకులు సోయం వీరభద్రం...

**అశ్వరావుపేట:జూన్04(డిడి 9 వార్త)**

దమ్మపేట మండలం అర్బన్ కాలనీ నందు దమ్మపేట మండల సీనియర్ ఆదివాసి నాయకులు సోయం రామ్మూర్తి గారి దశదినకర్మల హాజరు అయి చిత్రపటానికీ పుష్పాంజలి ఘటించి నివాలులు అర్పించిన జిల్లా ఆదివాసి నాయకులు సోయం వీరభద్రం

దమ్మపేట మండలం కేంద్రం మల్లారం కాలనీ లో శీలం. శ్రీను కొన్ని రోజుల క్రీతం అనారోగ్యంతో ఖమ్మం మమత జనరల్ హాస్పిటల్ నందు చికిత్స తీసుకోని యింటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న శ్రీను గారి వారి స్వగృహం వద్ద పరామర్శించి ఆరోగ్య,స్థితిగతులను అడిగి తెలుసుకోని మనో మనోధైర్యం నింపిన బి.ఆర్ఎ.స్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం

ఈ కార్యక్రమం లో సోయం కోటేశ్వరావు,సోయం సత్యనారాయణ, సోయం ఉమామహేశ్వరారావు,రాజేష్

జి.ఎస్.ఎస్ యువజన నాయకుడు అరెమ్. ప్రశాంత్, కీసరి. మల్లికార్జునరావు సోయం. వెంకన్నబాబు,పూకే నరసింహ రావు,పద్దం.నాగేశ్,యువనేత వాడే వీరస్వామి గార్లు తధితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## దోపిడీ విధానాలు రోజురోజుకు పెరుగుతున్నాయి

- **ప్రజా సమస్యలపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి: ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి: బి. రెడ్డి సాంబశివ**

**గోవిందరావుపేట, జూన్ 4( డిడి 9వార్త)**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర శిక్షణ తరగతులు ములుగు జిల్లా గోవిందరావుపేటలోని (పీ.ఎస్.ఆర్) గార్డెన్‌లో రెండో రోజు కొనసాగాయి. రాష్ట్ర అధ్యక్షుడు రజనీకాంత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి బి.రెడ్డి సాంబశివ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో మరియు రాష్ట్రంలో కార్పొరేట్ శక్తులు, పాలక వర్గాలు అమలు చేస్తున్న విధానాల వల్ల ప్రజలపై ఆర్థిక భారం రోజురోజుకు పెరుగుతోందన్నారు. విద్య, వైద్యం, ఉపాధి వంటి మౌలిక హక్కులను ప్రైవేటీకరణ చేయడం ద్వారా సాధారణ ప్రజలను మరింత దోపిడీకి గురిచేస్తున్నారని విమర్శించారు.

ధరల పెరుగుదల, నిరుద్యోగం, రైతులు మరియు కార్మికుల సమస్యలు తీవ్రతరం అవుతున్నప్పటికీ ప్రభుత్వాలు వాటి పరిష్కారంపై తగిన దృష్టి పెట్టడం లేదని అన్నారు. ప్రజల హక్కులను పరిరక్షించేందుకు యువత, విద్యార్థులు, కార్మికులు, రైతులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ఎదుర్కొంటూ ప్రజాస్వామ్య ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఈ శిక్షణ తరగతుల్లో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలు, 12 విశ్వవిద్యాలయాలకు చెందిన సుమారు 500 మంది ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## ఎస్కేఎస్ ట్రస్ట్.. సేవల్లో ఫస్ట్

- **పేదలకు సాయం చేయడంలో మా కుటుంబం ఎప్పుడూ ముందుంటుంది:ఎస్కే. షాజహాన్**
- **సేవా గుణాన్ని మా నాన్న నుండే అలవర్చుకున్నాం: ఎస్కే. అక్బర్ షా, ఎస్కే. ఆదిల్ షా..**

**చర్ల, జూన్ 4 (డిడి 9 వార్త)**

సంపాదించిన దాంట్లో కొంచెమైన సాయం చెయ్యాలనే మంచి ఉద్దేశ్యంతో స్థాపించబడిన సేవా సంస్థ ఎస్కేఎస్ చారిటబుల్ ట్రస్ట్ అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. నిరుపేదలకు సాయం చేయాలన్న సదుద్దేశంతో నెలకొల్పబడ్డ సేవా సంస్థ ఎస్కేఎస్. చర్ల మండలంలోని కొయ్యూరు గ్రామంలో గురువారం ట్రస్ట్ చైర్మన్ ఎస్కే.షాజహాన్ స్వగృహంలో అత్యంత ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు, ఆరుగాలాలు కష్టపడి పంట పండించే మహిళ రైతులకు సన్మానం, గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు కృతజ్ఞత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షాజహాన్ మాట్లాడుతూ... ఎస్కేఎస్ చారిటబుల్ ట్రస్ట్ గత 25 సంవత్సరాల నుండి ఈ సంస్థ ద్వారా ఎంతోమంది పేద విద్యార్థులకు, మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఆర్థిక సాయం చేస్తూనే ఉందని దీనికి కారణం వారి కుటుంబ సభ్యుల సహకారం, మండల ప్రజల ఆదరాభిమానాలేనని అన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి పరిటాల వెంకటరమణ మాట్లాడుతూ ఎస్కేఎస్ ట్రస్ట్ ఎంతోమంది పేద విద్యార్థులకు , పేద ప్రజలకు అండగా నిలిచి వారిని ఆర్థికంగా ఆదుకోవడమే కాకుండా అడుగడుగునా వారికి చేయూతనిస్తున్న ఈ సంస్థ సేవలు ప్రశంసనీయమని, ఏజెన్సీ ప్రాంతంలో ఈ సేవలు అందిస్తున్న ట్రస్ట్ చైర్మన్ ఎస్కె.షాజహాన్ వారి సేవలు అభినందనీయమని కొనియాడారు. అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన కొయ్యూరు గ్రామ సర్పంచ్ కాకా రాజు, రాహుల్ విజ్ఞాన్ వైస్ ప్రిన్సిపల్ ఎం.వి.ఎల్. నరసింహారావు, గురుదేవ్ విద్యాలయం ప్రిన్సిపల్ హెచ్.వీ.గిరిప్రసాద్, కేజీబీవీ విద్యాలయాల ప్రత్యేక అధికారి ఆర్.భాను ప్రియాంక, రౌతు నరసింహారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి 500 పైగా మార్కులు పొందిన, అత్యంత ప్రతిభ కనబరిచిన 33 మంది విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సన్మాన కార్యక్రమం, 6 గురు మహిళ రైతులకు, ముగ్గురు పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అవసరం కొర్ర స్వరూప రాజేందర్ నాయక్

**జనగామ జూన్ 4 (డిడి9వార్త) బ్యూరో**

రఘునాథపల్లి మండలంలో కుసుంబాయి తండ గ్రామపంచాయతీలో గురువారం సర్పంచ్ కొర్ర స్వరూప రాజేందర్ నాయక్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. వర్షాకాల సన్నద్ధత, గ్రామ పరిశుభ్రత, తాగునీటి సరఫరా, ప్రజారోగ్యం, వ్యవసాయం, విద్యుత్ సమస్యలు, ఓటరు జాబితా సవరణ, వనమహోత్సవం తదితర అంశాలపై చర్చించారు. వర్షాకాలంలో పరిశుభ్రత పాటించి సీజనల్ వ్యాధులను నివారించాలని సర్పంచ్ ప్రజలకు సూచించారు. వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ పథకాలు, సేవలపై అవగాహన కల్పించి ప్రజల సమస్యలను స్వీకరించారు.



## గోపన్నగూడెంలో మినీ మేడారం జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ..

**అశ్వరావుపేట:జూన్04 (డిడి 9వార్త)**

అశ్వారావుపేట మండలం గోపన్నగూడెం గ్రామంలో ఆదివాసీ గిరిజనుల ఆరాధ్య దైవాలైన సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల జాతర (మినీ మేడారం) గ్రామస్తుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించబడుతోంది ఈ సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు అశ్వారావుపేట గౌరవ శాసనసభ్యులు జారె ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులతో కలిసి జాతరలో పాల్గొన్నారు

ఈ సందర్భంగా సమ్మక్క-సారలమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్ల ఆశీస్సులు పొందారు గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ జాతరను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న గ్రామస్తులను అభినందించారు.

మండల అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకపల్లి వీరభద్ర రావు, జిల్లా పీసీసీ కార్యదర్శి తుమ్మా రాంబాబు, జిల్లా పీసీసీ సభ్యులు కోలా లక్ష్మీనారాయణ, సర్పంచ్ లు అలీబాబు,సంక్రురావు, ఉపసర్పంచ్ లు తదితరులు పార్టీనాయకులు పాల్గొన్నారు



## నూతన తహసీల్దారు నీ మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం నాగేశ్వరరావు

**బోనకల్,జూన్ 04,(డీడీ9 వార్త) :**

మండల నూతన తహసీల్దార్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన చెల్లూరి సుధాకర్ ను గురువారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గోవిందాపురం(ఏ) గ్రామ నివాసి భాగం నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు, తహసీల్దారు సుధాకర్ నీ శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాగేశ్వరరావు గోవిందాపురం ఏ గ్రామంలో గత కొన్నీ ఏళ్లుగా పరిష్కారం కోసం ఎదురు చూస్తున్న సాదా బైనమాలను త్వరితగతిన పరిశీలించి గ్రామస్తులుకు న్యాయం చేయాలని తహసీల్దారు నీ అభ్యర్థించారు.









# వెంకన్న కుంట నాలాపై భారీ నిర్మాణం

- **నిజాం కాలం నాటి నాలా మాయం చేస్తున్న ఘనులు**
- **సర్వే నం.28లో నిర్మాణానికి అనుమతులు ఎలా మంజూరు చేశారంటూ స్థానికుల ఆగ్రహం**
- **గ్రామ నక్షాలో స్పష్టంగా కనిపిస్తున్న నాలా**
- **అధికారుల కళ్ళకి కనిపించలేదా?**

**రాజేంద్రనగర్,జూన్ 04 డిడి 9 వార్త**

వెంకన్న కుంటకు నీటి ప్రవాహ మార్గంగా ఉన్న నాలాపై భారీ నిర్మాణం కొనసాగుతోందంటూ స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగిర్ పరిధి బీజాపూర్ ప్రధాన రహదారి వెంకన్న కుంట సర్వే నం.27లో 4 ఎకరాల 25 గుంటల విస్తీర్ణం ఉండగా, కుంటకు అనుసంధానంగా ఉన్న నాలాను ఆక్రమించి సమీపంలోని సర్వే నం.28లో నిర్మాణ పనులు చేపడుతున్నారని ఆరోపిస్తున్నారు.సర్వే నం.28లో 26 గుంటల స్థలంలో నిర్మాణం కొనసాగుతున్నప్పటికీ , ఆ ప్రాంతంలో సుమారు 40 అడుగుల వెడల్పు,160 అడుగుల పొడవుతో నాలా ఉన్నట్లు గ్రామ నక్షాలో స్పష్టంగా నమోదై ఉందని స్థానికులు చెబుతున్నారు. నిజాం కాలం నుంచి ఉన్న ఈ నాలాను పరిగణనలోకి తీసుకోకుండా నిర్మాణ అనుమతులు ఎలా జారీ చేశారనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. గతంలో బీజాపూర్ జాతీయ రహదారి నిర్మాణ సమయంలో ఆర్ అండ్ బి శాఖ అధికారులు నాలా ప్రవాహానికి ఆటంకం కలగకుండా రోడ్డుకు ఇరువైపులా పైపులైన్లు ఏర్పాటు చేసి కల్వర్టు సైతం నిర్మాణం చేయడంతో పాటు గుర్తింపు దిమ్మలు కూడా నిర్మించారని స్థానికులు గుర్తుచేస్తున్నారు.ఇప్పటికీ ఆ ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ సంబంధిత శాఖలు వాటిని ఎందుకు గుర్తించలేదని ప్రశ్నిస్తున్నారు. ఇరిగేషన్,రెవెన్యూ,టౌన్ ప్లానింగ్ శాఖలు సంయుక్తంగా సర్వే నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.నాలా భూమిపై నిర్మాణం జరిగిందా.? లేదా.? నిర్మాణానికి నిబంధనల ప్రకారమే అనుమతులు మంజూరయ్యాయా.? అనే అంశాలపై అధికారులు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు.ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను బయటపెట్టాలని, అవసరమైతే నిర్మాణ అనుమతుల ప్రక్రియను కూడా పరిశీలించి అక్రమంగా నాలపై బిల్డింగ్ నిర్మాణం జరుగుతున్నట్లయితే తక్షణమే చర్యలు చేపట్టి ఆ బిల్డింగ్ ను నేలమట్టం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రజలకు పూర్తిస్థాయిలో

# అందుబాటులోకి వచ్చేదెప్పుడు?

- **నర్సబాయి కుంట సుందరీకరణకు కేటాయించిన నిధులేమయ్యాయి?**
- **కోట్ల రూపాయలు ఖర్చయినా కనిపించని అభివృద్ధి ఫలితాలు**
- **రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి**
- **ప్రాజెక్టుల వ్యయం, పురోగతిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్**








**రాజేంద్రనగర్,జూన్ 04 డిడి 9 వార్త**

కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, నర్సబాయి కుంట సుందరీకరణ పనుల కోసం కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాలు కనిపించడం లేదని రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి విమర్శించారు.ఈ రెండు ప్రాజెక్టులపై ప్రభుత్వం, సంబంధిత శాఖలు ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ... కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి 2007లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు.తొలుత రూ.5 కోట్ల అంచనాతో ప్రారంభమైన ఈ ప్రాజెక్టుకు అనంతరం పలుమార్లు అదనపు నిధులు మంజూరైనప్పటికీ,దాదాపు రెండు దశాబ్దాలు గడుస్తున్నా పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రాకపోవడం విచారకరమన్నారు.ప్రాజెక్టు కోసం ఇప్పటివరకు ఎంత నిధులు ఖర్చు చేశారు.? పనులు ఏ దశలో ఉన్నాయి.? ప్రజలకు పూర్తిస్థాయిలో ఎప్పుడు అందుబాటులోకి తీసుకురానున్నారు.? అనే అంశాలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నర్సబాయి కుంట సుందరీకరణ పనులపై కూడా ఆయన ప్రశ్నలు సంధించారు. 2016లో సుమారు రూ.1.15 కోట్ల అంచనాతో ప్రారంభమైన పనులకు అనంతరం అదనపు నిధులు కేటాయించినప్పటికీ కుంట అభివృద్ధి,వాకింగ్ ట్రాక్, పచ్చదనం,ఓపెన్ జిమ్, తదితర సుందరీకరణ పనులు ఆశించిన స్థాయిలో పూర్తికాలేదని ఆరోపించారు. నర్సబాయి కుంట అభివృద్ధి కోసం ఇప్పటివరకు విడుదల చేసిన నిధులు ఎంత.? ఖర్చు చేసిన మొత్తం ఎంత.? చేపట్టిన పనులు ఏమిటి.? అనే వివరాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. ప్రస్తుతం మళ్లీ అభివృద్ధి పనులు చేపడుతున్న నేపథ్యంలో గతంలో కేటాయించిన నిధుల వినియోగంపై పూర్తి పారదర్శకత అవసరమని పేర్కొన్నారు.భవిష్యత్తులో చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడంతో పాటు ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని సూచించారు. కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్,నర్సబాయి కుంట సుందరీకరణ పనులపై సంబంధిత శాఖలు సమగ్ర నివేదిక విడుదల చేసి ప్రజల సందేహాలను నివృత్తి చేయాలని పట్లోళ్ల కార్తీక్ రెడ్డి డిమాండ్ చేశారు.





# తెలంగాణ ప్రాంత ప్రజల ప్రయోజనాలను కాపాడాలంటూ..

- **తన్నీరు హరీష్ రావు గారి లేఖను పోలవరం ప్రాజెక్టు అథారిటీకి అందజేసిన BRS నాయకులు.**

మణుగూరు.జూన్ 4
(డి డి 9వార్త)

భారత రాష్ట్ర సమితి (BRS) పార్టీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం, బూర్గంపాడు, అశ్వాపురం, మణుగూరు ప్రాంతాలకు చెందిన పార్టీ నాయకులు గురువారం నాడు పోలవరం ప్రాజెక్టు అథారిటీ (PPA) అధికారులను కలిసి, తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కాపాడాలని కోరుతూ తన్నీరు హరీష్ రావు గారు రాసిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్టు కారణంగా భద్రాచలం డివిజన్‌లోని వేలాది కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ముఖ్యంగా భద్రాచలం, బూర్గంపాడు, సారపాక, అశ్వాపురం, మణుగూరు ప్రాంతాలు పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంతో ప్రతి ఏడాది వరద ముప్పును ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.

2022 గోదావరి వరదల సమయంలో లక్ష మందికి పైగా ప్రజలు ప్రభావితమయ్యారని, భద్రాచలం పట్టణంలోని అనేక ప్రాంతాలు నీటమునిగాయని, వేలాది కుటుంబాలు తీవ్ర ఆస్తి నష్టాన్ని చవిచూశాయని వివరించారు. అయినప్పటికీ బాధితులకు ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో పరిహారం, పునరావాసం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

హరీష్ రావు తమ లేఖలో పేర్కొన్న విధంగా పోలవరం వల్ల నష్టపోయిన ప్రజలకు తక్షణ నష్టపరిహారం, ముంపు బాధిత కుటుంబాలకు పునరావాసం, భద్రాచలం పట్టణానికి శాశ్వత వరద రక్షణ చర్యలు, బూర్గంపాడు ప్రాంత రైతులకు పరిహారం, ప్రభావిత గ్రామాలకు రక్షణ కరకట్టల నిర్మాణం, అలాగే భద్రాచలంలో ప్రత్యేక పోలవరం ప్రాజెక్టు అథారిటీ కార్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజలపై పోలవరం ప్రాజెక్టు కారణంగా పడుతున్న సామాజిక, ఆర్థిక, పర్యావరణ భారాన్ని కేంద్ర ప్రభుత్వం, పోలవరం ప్రాజెక్టు అథారిటీ వెంటనే గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని BRS నాయకులు కోరారు.పోలవరం బాధితులకు న్యాయం జరిగే వరకు BRS పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని వారు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజవర్గ నాయకులు మానే రామకృష్ణగారు, బూర్గంపాడు అశ్వాపురం మణుగూరు మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, కోడి అమరేందర్, కుర్రి నాగేశ్వరరావు కుంట లక్ష్మణ్, BRS నాయకులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్, బూర్గంపాడు పిఎసిఎస్ అధ్యక్షులు బిక్కసాని శ్రీనివాసరావు, మేడం లక్ష్మీనారాయణ రెడ్డి, మొండిద్దుల వెంకటేశ్వర రెడ్డి, జలగం జగదీష్, వల్లూరుపల్లి వంశీ, దారం కృష్ణారెడ్డి, ఎక్కండి శ్రీనివాసరెడ్డి, బూర్గంపాడు మాజీ సర్పంచ్ సిరిపురపు స్వప్న, బొల్లు సాంబశివరావు, రేపాక పూర్ణచంద్రరావు, తిరుపతి ఏసోబు, పూర్ణ , లక్ష్మీ చైతన్య రెడ్డి తదితర BRS నాయకులు, ప్రజా ప్రతినిధులు, పోలవరం ప్రభావిత గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# 13 మంది రౌడీ షీటర్ల బైండోవర్

- **ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచిన పోలీసులు**
- **శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**
- **నేర కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్న డిసిసి శ్రీనివాస్ రెడ్డి**

రాజేంద్రనగర్,జూన్ 04 డిడి 9 వార్త

రాజేంద్రనగర్ డీసీపీ కార్యాలయ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు మరో కీలక చర్య చేపట్టారు.వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన రౌడీ షీట్ల ఆధారంగా 13 మంది రౌడీ షీటర్లను ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచి బైండోవర్ చర్యలు చేపట్టారు.

ప్రజా శాంతికి భంగం కలిగించే చర్యలు,గొడవలు, బెదిరింపులు,ఇతర నేర కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండాలని డీసీపీ హెచ్చరించారు. భవిష్యత్తులో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. నేర నియంత్రణ,ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడం,పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచడం వంటి చర్యల్లో భాగంగానే బైండోవర్ ప్రక్రియ చేపట్టినట్లు డీసీపీ పేర్కొన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.ప్రజలు కూడా అనుమానాస్పద వ్యక్తులు, ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.నేరాల నియంత్రణకు పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించినట్లు డీసీపీ వెల్లడించారు.

# నర్కుడ గ్రామాభివృద్ధికి రూ.60 లక్షలతో మౌలిక సదుపాయాల పనులు

- **సీసీ రోడ్లు,అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం**
- **గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం**
- **సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్**

రాజేంద్రనగర్,జూన్ 04 డిడి 9 వార్త

శంషాబాద్ మండలంలోని నర్కుడ గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరో అడుగు పడింది.గ్రామ పంచాయతీ నిధులతో సుమారు రూ.60 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు,అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు నర్కుడ గ్రామ సర్పంచ్,శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామ సమగ్రాభివృద్ధే తన లక్ష్యమని పేర్కొన్నారు.గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.రోడ్లు,డ్రైనేజీ, పారిశుధ్య సదుపాయాల అభివృద్ధితో పాటు గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా పారదర్శకంగా ఖర్చు చేస్తామని ఆయన వెల్లడించారు.గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నీరటి మహేష్, వార్డు సభ్యులు,గ్రామస్థులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యాచరణపై ప్రత్యేక గ్రామసభ

బోనకల్,జూన్ 04,(డీడీ9 వార్త) :

ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని పెద్ద వీరవల్లి, ఆలపాడు గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు మండల అధికారులు హాజరై గ్రామస్థులతో సమావేశమయ్యారు. గ్రామ సర్పంచ్ చింతలచెరువు కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంల, వ్యవసాయ శాఖ,ఇరిగేషన్ శాఖ,ఆరోగ్య,రెవిన్యూ శాఖ,గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. మురికి కాలువలను శుభ్రపరచడం, పిచ్చి మొక్కలను తొలగించడం, తాగునీటి వనరులు నిర్వహణపై సలహాలు సూచించారు. గ్రామాల్లో పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చని తెలిపారు. ఘన వ్యర్థాల నిర్వహణ రూల్స్-2026ను గ్రామపంచాయతీలు తప్పనిసరిగా అమలు చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శి తలుపుల రాము పేర్కొన్నారు. తడి, పొడి, శానిటరీ, ప్రత్యేక వ్యర్థాలను వేర్వేరుగా సేకరించనున్నట్లు ఆయన గ్రామసభలో ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి,ఏఈఓ గూగుల్ హరికృష్ణ,జిపిఓ ,ఈసీ , ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.